




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY









సంపుటి 10 | సంచిక 281 | కర్నూలు | శుక్రవారం నవంబర్ 07 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# డేటా ఆధారిత పాలన అత్యంత కీలకం: సీఎం చంద్రబాబు



అమరావతి, నవంబర్ 6(శ్రీచక్ర) : డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు.రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు.

**వేగంగా నిర్ణయాలు...:** 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం...:** ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు.

**ఆ పరిస్థితి మారాలి...:** ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు.

**ప్రజలకు చెప్పాల్సిందే...:** ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేకపోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## పత్తి రైతుల సమస్యలపై కేంద్రమంత్రికి అచ్చెన్నాయుడు లేఖ


అమరావతి, నవంబర్ 6:(శ్రీచక్ర) రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు (జనితినీని ఓతినితిబబివతీ ంబిఇష్ట్రజీనినిజీతిటబీ) లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర (ఓూఖ) కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025?26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉ ందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ (అఓ ంఖఖ), ఆధార్ ఆధారిత వ-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ (ఐజీజూజీబ ఐతిబజీని ంజూజూ)ను రాష్ట్ర అఓ ంఖఖతో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. ఐజీజూజీబ ఐతిబజీని ంజూజూ నుంచి అఓ ంఖఖకు రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. ఐజీజూజీబ ఐతిబజీని ంజూజూ కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు.

## దీప్తి శర్మ 'హనుమాన్ టట్టూ' గురించి అడిగిన ప్రధాని మోదీ..



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ ముచ్చటించారు. వారి వద్ద నుంచి అనేక విషయాలను ఆయన రాబట్టారు. ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు గెలిచిన దీప్తి శర్మకు మోదీ ఓ ప్రశ్న వేశారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'హనుమాన్ టట్టూ' గురించి ఆయన అడిగారు. దానికి దీప్తి శర్మ బదులిస్తూ.. కష్టకాలంలో హనుమాన్‌ను స్మరించనున్నట్లు చెప్పింది. నా మీద నా కన్నా హనుమంతుడి మీద నమ్మకం ఉందని దీప్తి పేర్కొన్నది. కష్టాలు వచ్చినప్పుడు హనుమంతుడిని స్మరిస్తానని చెప్పింది. ఆ టైంలో ఆ సమస్య నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో జై శ్రీరామ్ అని రాసుకున్నావా అని మోదీ అడిగిన ప్రశ్నకు అవును అని ఆమె బదులిచ్చింది.వరల్డ్ కప్ టోర్నీలో ఓపెనర్ ప్రతీక రావల్ గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే మోదీని కలిసేందుకు ఆమె వీల్‌చైర్‌పై వచ్చింది. ఇక జట్టును కలిసిన సమయంలో మోదీ ఆమె వద్దకు వెళ్లి మాట్లాడారు. కోన్ ఐస్‌క్రీం తీసుకువెళ్లి ఆమెకు అందజేశారు.

## భారీ ఎన్‌కౌంటర్.. మరో నలుగురు మావోయిస్టులు మృతి



నవంబర్ 6:(శ్రీచక్ర) ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మరో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా తార్లగూడెం పరిధిలోని మరికెళ్ల అడవుల్లో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. మద్దేడు ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టులు ఉన్నారనే పోలీసులకు సమాచారం అందింది. దీంతో తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం-మరికెళ్ల అడవుల్లో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ప్రస్తుతం భీకర ఎదురు కాల్పులు సాగుతున్నాయి. బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఆపరేషన్ కగార్' తో భారత భద్రతా దళాలు మావోస్టులను మట్టుబెడుతున్న సంగతి తెలిసిందే.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది నేనే



**కరోనాలోనూ 17 మెడికల్ కాలేజీలు తెచ్చా**
**గూగుల్ డేటా సెంటర్ నేనే తెచ్చా**
**భోగాపురం ఎయిర్‌పోర్టు నావల్లే**
**వైసీపీ విద్యార్థి విభాగం భేటీలో జగన్**

అమరావతి, నవంబరు 6(శ్రీచక్ర) : రాష్ట్రంలో అభివృద్ధి అంతా తానే చేశానని.. ఆ క్రెడిట్‌ను సీఎం చంద్రబాబు చోరీ చేస్తున్నాడని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి ప్యాలె?స్‌లో తన పార్టీ విద్యార్థి విభాగంతో ఆయన సమావేశమయ్యారు. తాను చేసిన అభివృద్ధి ఇప్పుడు రివర్స్ అయిందని చెప్పారు. 2019 దాకా రాష్ట్రంలో 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలే ఉండేవన్నారు. చంద్రబాబు ఒక్కటీ కట్టలేదన్నారు. కరోనా ఉన్నప్పటికీ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తెచ్చానని.. వాటిలో ఐదింటిని రూ.300 కోట్లతో పూర్తి చేశానని చెప్పారు. మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేటుపరం చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా 12న అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలకు పిలుపిచ్చారు. డిసెంబరులో ఫీజు పోరు చేద్దామని చెప్పారు. వ్యవసాయాన్ని చంద్రబాబు దండగమారిదని అంటారని.. తన హయాంలో పండుగ చేశానని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ రావడానికి తన చొరవే కారణమన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు తన వల్లే వస్తోందని.. ఈ క్రెడిట్‌ను చంద్రబాబు చోరీ చేస్తున్నారని మళ్లీ అన్నారు. 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు కూడా చేపట్టానని చెప్పారు. భారీ పరిశ్రమలతో పెట్టుబడి ఎక్కువ.. ఉద్యోగాలు తక్కువగా ఉంటాయన్నారు.




అమరావతి(శ్రీచక్ర) : ద్రోణి ప్రభావంతో రేపు (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దాని కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో ఈ రోజు(గురువారం) వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ రోజు కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది.

# కర్నూల్ మానవతా సంస్థ ఆధ్వర్యంలో నేత్రదానము

**నేత్రదానం ప్రోత్సహిద్దాం చూపు లేని వారి సంఖ్యను తగ్గిద్దాం**
**మానవత్వానికి గొప్ప నిదర్శనం సుజాతమ్మ నేత్రదానం**



కర్నూలు, నవంబర్ 6 (శ్రీచక్ర): నగరంలోని వెంకటరమణ కాలనీ రోడ్ నెంబర్ 5 ఆర్కే కాలనీకి చెందిన ప్రభాకర్ రెడ్డి భార్య సుజాతమ్మ మరణించిన విషయం మాకు తెలిపిన వెంటనే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గూడూరు యుగంధర్ శెట్టి, శోభన్ బాబు వారి ఇంటికి వెళ్లి వారి ఆత్మకు శాంతి తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం మీద అవగాహన కల్పించడం జరిగింది. ఎలాగూ చనిపోయింది ఆమె వల్ల ఇద్దరికీ చూపు వస్తుందని చెప్తున్నారూ .కాబట్టి మేము ఇవ్వడానికి పూర్తిగా అంగీకరిస్తున్నాము అని మానవత వారికి చెప్పిన వెంటనే రెడ్ క్రాస్ ప్రదీప్ వారి మిత్రబృందం వచ్చేసి రెండు నేత్రాలను తీసుకోవడం జరిగింది. కేవలం తెల్ల పొర మాత్రమే తీసుకుంటారు అక్కడున్న సభ్యులకంతా తీసిన తెలపొరను చూపించడం జరిగింది. నేత దానము అంటే గుడ్డు తియ్యరు కేవలం తెల్ల పొర తీస్తారని వారికి అంత చూపించడం జరిగింది .వారు కూడా ఎంతో ఆశ్చర్యపోయారు నేత్ర దానం అంటే గుడ్డు తీస్తారనుకున్నాము. కానీ ఇలా తెల్ల పొర తీస్తాడంటే చాలామంది ముందుకొస్తారు మేము కూడా మా ఊర్లోకి వెళ్లి ఈ విషయము అందరికీ తెలియజేస్తామని చెప్పడం జరిగింది. ఇటువంటి కార్యక్రమానికి ముందుకు వచ్చిన భాను ప్రకాష్ రెడ్డికి మరొకసారి అభినందనలు తెలుపుకుంటూ, సుజాతమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటున్నాం. ఎవరైనా నేత్రదానము చేయాలనుకుంటేమానవత యుగంధర్ శెట్టి, 939381 051, శోభన్ బాబు.90000 90920 సంప్రదించాలని కోరారు.



# జిల్లా స్కూల్ గేమ్స్ పోటీల్లో గార్గేయపురం విద్యార్థుల ప్రతిభ




కర్నూలు స్పోర్ట్స్, నవంబర్ 6 (శ్రీచక్ర) : కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ -14, అండర్ -17 బాలబాలికల బాస్కెట్ బాల్ ఎంపిక పోటీల్లో గార్గేపురం జడ్పీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైయ్యారు. గురువారం గార్గేపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాముడు ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన బాస్కెట్ బాల్ అండర్ -17 బాలికల విభాగంలో భువనేశ్వరి, అండర్ - 14 బాలర విభాగంలో ఎం.నాసిర్ బేగ్, బాలికల విభాగంలో జయలక్ష్మి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారన్నారు. అండర్ - 14 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు అన్నమయ్య జిల్లాలో ఈ నెల 24 నుంచి 26 వరకు, అండర్ - 17 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు ఏలూరు జిల్లా నూజివీడులో ఈ నెల 21 నుంచి 23 వరకు జరగబోవు 69వ రాష్ట్ర స్థాయి బాస్కెట బాల్ పోటీలలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు క్రీడా దుస్తులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్ విజయకుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు

# ముగిసిన మూడు రోజుల బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ





కర్నూలు, నవంబర్ 6 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా స్థాయి ఇన్స్పెక్షన్ కమిటీ (డ్లీక్) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగిన బాలల సంరక్షణ కేంద్రాల సమగ్ర తనిఖీ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ తనిఖీ కార్యక్రమం జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమీర్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. కమిటీ సభ్యులు ఈ మూడు రోజులలో మొత్తం ఆరు బాలల సంరక్షణ సంస్థలను సందర్శించి సదుపాయాలు, రికార్డులు, పిల్లల సంక్షేమం వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపాడు ప్రభుత్వ బాలికల గృహం, కర్నూలులోని ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహం, సి. క్యాంప్‌లోని శిశు గృహం (ప్రత్యేక దత్తత సంస్థ), గార్గేయపురం వద్దనున్న ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ గర్ల్స్, ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ బాయ్స్, పత్తికొండ ప్రభుత్వ బాలికల గృహం తదితర కేంద్రాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం, నివాసం, విద్య, ఆరోగ్య సంరక్షణ, వినోదం, మానసిక శ్రేయస్సు వంటి అంశాలపై విపులమైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణలో మరియు సిబ్బంది పర్యవేక్షణలో పలు లోపాలు ఉన్నట్లు కమిటీ గుర్తించింది. సంబంధిత సంస్థల నిర్వాహకులు మరియు సిబ్బంది జువెనైల్ జస్టిస్ చట్టం (జేజే ఆక్ట్) ప్రకారం మార్గదర్శకాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. డీఎల్ఐసీ కన్వీనర్ టి శారద మాట్లాడుతూ “పిల్లల సంరక్షణ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటివి. వీటిలో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత తప్పనిసరి. ఈ తనిఖీ ద్వారా గుర్తించిన లోపాలపై నివేదికను సిద్ధం చేసి త్వరలో ఉన్నతాధికారులకు సమర్పిస్తాము. పిల్లల భద్రత, సంక్షేమంపై ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదు,” అని అన్నారు. ఈ తనిఖీలు జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల పనితీరు, పారదర్శకత, మరియు పిల్లల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా స్థాయి ఇన్స్పెక్షన్ కమిటీ టి శారదా (జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫిసర్), కమిటి సభ్యులు కె. మధు సుధాకర్ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు), ఎస్. మాధవి (జువెనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు) , రాయపాటి శ్రీనివాస్ (ఎన్జీవో లయన్) డాక్టర్ మంజుష (తాండ్రపాడు మెడికల్ ఆఫీసర్) కె. చంద్రశేఖర్ ( సైకాలజిస్ట్)మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇన్స్టిట్యూషనల్ కేర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ నమోదు పక్కాగా జరగాలి

**మిరప పంటకు ముడతల వ్యాధి నివారణపై రైతులకు అవగాహన కల్పించండి**
**రైతుల పండించిన పంటల ఉత్పతులను మార్కెట్ ట్రేడర్లకు లింక్ చేసి మంచి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోండి×జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు, నవంబర్ 06 (శ్రీచక్ర): ఈ క్రాప్ నమోదు లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, తహసీల్దార్ లతో ఎన్యూమరేషన్, మిరప పంట ముడత వ్యాధి నివారణ, ఈ క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి పంట విత్తిన తేదీ, పంట పెరుగుదల వివరాలను సర్వే నంబర్ వారిగా, రైతుల వారిగా వివరాలను ఇవ్వాలన్నారు.. సెప్టెంబర్ మొదటి వారం నుండి ప్రతి వారం ఎంత మేరకు క్రాప్ బుకింగ్ చేశారు అన్న వివరాలను సర్టిపై చేసి ఇవ్వాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.. మిరప పంటకు ఇటీవల ముడత వ్యాధి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో వ్యాధి నివారణకు రైతులు జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. పత్తికి సంబంధించి రైతుల వివరాలను సీఎం యాప్ లో, “కపాస్ కిసాన్” యాప్లో స్లాట్ బుక్ చేసేందుకు రైతు సేవా కేంద్రాల అధికారులు రైతులకు సహాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తికి సంబంధించి రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వర్షాలు కూడా తగ్గినందున పత్తి ని ఆరబెట్టుకొని తీసుకొని వెళ్ళినట్లయితే మంచి ధర వస్తుందనే విషయాన్ని రైతులలో మరొకసారి అవగాహన కల్పించాలన్నారు.. శనగలు, కందులు పంటలకు సంబంధించి కూడా ఏమైనా సమస్యలు ఉంటే రైతులతో మాట్లాడి సమస్యను వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. రైతులు ఒకటే పంట సాగు చేయకుండా రెండు మూడు రకాల పంటలు సాగు చేయాలని, పాడి పశువులను పెంచుకొని ఆదాయం పెంచుకోవాలనే విషయాలను రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ మీద కూడా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పాడి పశువులను పెంచుకొని ఆదాయం పెంచుకునే విధంగా రైతు సేవా కేంద్రాల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా రైతుల పండించిన పంటల ఉత్పతులకి సంబంధించి మార్కెట్ ట్రేడర్లకు లింక్ చేసి మంచి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి





కర్నూలు లీగల్, నవంబర్ 6 (శ్రీ చక్ర):విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. కర్నూలులోని ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాలలో జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవా దినోత్సవ ప్రత్యేకతను, సైబర్ చట్టాలు గురించి, ఉచిత న్యాయ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కాలేజీలో వివిధ న్యాయ సేవా పథకాల గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లును న్యాయమూర్తి ప్రదానం చేశారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి, వైస్ ప్రిన్సిపల్ హేమంత్, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ ఫక్రునిషా బేగం, డాక్టర్ వింధ్యవాసినీ దేవి, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.



# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు



కర్నూలు, నవంబర్ 6 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.

# వైభవంగా అన్నవరం గిరి ప్రదక్షిణ

అన్నవరం,కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా అన్నవరం శ్రీ. వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈఉత్సవానికి తెలుగు రాష్ట్రాల నుంచి మూడు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారు.సత్యదేవుడి నామస్మరణతో రత్న, సత్యగిరులు మార్మోగాయి. మధ్యాహ్నం రెండు గంటలకు అన్నవరం తొలిపావం చాల వద్ద గిరి ప్రదక్షిణ ఆరంభమైంది. ప్రధాన రహదారి, జాతీయరహదారి, బెండపూడి పోలవరం కాలువ గట్టు, పంపా సరోవరం మీదుగా గిరుల చుట్టూ 8.2 కిలోమీటర్ల మేర భక్తులు ప్రదక్షిణ చేశారు.సత్యనారాయణ స్వామి,అనంతలక్ష్మి రథం ఊరేగింపు మూడున్నర గంటల పాటు సాగింది.

శ్రీచక్ర



## మార్కాపురంలో 'ఇంటింటికీ స్వదేశీ' నినాదం : బీజేపీ నేత డాక్టర్ ఏలూరి



మార్కాపురం నవంబర్ 6 శ్రీ చక్రమార్కాపురం .బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు ప్రకాశం జిల్లా మార్కాపురం టౌన్ లో బీజేపీ నేతలు ప్రవాస యోజన కార్యక్రమం నిర్వహించారు.. టౌన్ కమిటీ శక్తి కేంద్రాలు, బూత్ కమిటీల పటిష్టతతో పాటు "స్వదేశీ వస్తువుల వినియోగం" పై విస్తృతంగా చర్చించారు. జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శక్తీ ప్రముఖ్ గా బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హాజంయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన "ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ" అనే నినాదాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. వికసిత భారత్?2047 లక్ష్యాన్ని సాధించేందుకు ఆత్మనిర్భర భారత్ మార్గంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం అత్యవసరమని అన్నారు. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. స్వదేశీ అంటే అంతర్జాతీయ వాణిజ్యాన్ని నిరాకరించడం కాదని, దేశీయ ఉత్పత్తుల సామర్థ్యం, పోటీ శక్తి పెంచి ప్రపంచ స్థాయిలో నిలబెట్టడం లక్ష్యమ నివివరించారు. అలాగే,పర్యావరణహితమైన స్థానికఉత్పత్తులనువినియోగించడం ద్వారా పర్యావరణ సంరక్షణతో కూడిన ఆత్మనిర్భర భారత్ సాధనలోప్రతిపౌరుడుభాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ కరపత్రాల పంపిణీ చేస్తామని ఏలూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, పార్టీ నాయకులు శాసనాల సరోజిని దేవి, పీవీ కృష్ణారావు, చెన్నయ్య, ఆంజనేయులు, ప్రవీణ్, లక్ష్మీదేవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కబడ్డీ జట్టుకు ముగిసిన శిక్షణ శిబిరం







మార్కాపురం నవంబర్ 6 శ్రీ చక్రమార్కాపురం కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ జట్టుకు ముగిసిన శిక్షణ శిబిరం.ఒంగోలు డాక్టర్ ఆనంద్ మినీ స్టేడియం వేదికగా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ కబడ్డీ బాలుర జిల్లా జట్టును రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శనకై ఎంపిక చేసిన విషయం విధితమే...ఉత్తమ ప్రదర్శన కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన కబడ్డీ సబ్ జూనియర్ జట్టుకు శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం వేదికగా గత ఐదు రోజులుగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో..వ్యాయామఉపాధ్యాయులు పి.దామోదర్ రెడ్డి..డి. శ్యామలా దేవి..కె.. ఓబులేసు మరియు ప్రత్యేక శిక్షకుడు సాదం శ్రీనివాసరావు నేతృత్వంలో కబడ్డీ క్యాంప్ నిర్వహించడం జరిగింది... శిక్షణ పొందిన ఈ సబ్ జూనియర్ జట్టు ఈనెల 7, 8, 9 తేదీల్లో కడప జిల్లా పులివెందుల కేంద్రంగా జరుగు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖరరెడ్డి. తెలియజేశారు.శిక్షణ పొందిన ఈ జట్టు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనపరిచి జాతీయ జట్టులో స్థానం సంపాదించి ప్రకాశం జిల్లాకు మంచి పేరు పాఠశాల సిబ్బంది మరియు ప్రజలు ఆకాంక్షించారు.

## కలుజుల పాడు నుండి తర్లపాడు వెళ్లే రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయండి.తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మార్కాపురం నవంబర్ 6 శ్రీ చక్రమార్కాపురం తర్లపాడు మండల కేంద్రం నుండి కలుజువ్వలపాడు ప్రధాన రహదారి జగన్నాధపురం దగ్గరలో ఉన్నటువంటి వెలుగొండ ప్రాజెక్టు కాలువలో ఇటీవల మోంథా తుఫాను వలన కురిసినటువంటి వర్షాల కారణం గా వెలుగొండ ప్రాజెక్టు కాలువలో నీరు చేరి రోడ్డుపై నుంచి ప్రవహించడం వలన ఈ ప్రధాన రహదారిని త్రవ్వి వదిలేయడం వల్ల ప్రయాణికులకు ఈ మార్గం నుండి వెళ్లాలంటే అనేక కష్టాలకు గురి అవుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి,సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు,వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి అన్నారు..మహబూబ్ వలి తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ ఆ ఘటన స్థలాన్ని వెళ్లి పరిశీలిస్తుండగా ఒక హుప్పి ఆటో ఆ రోడ్డు కాలువలో ఉన్నటువంటి గుంటలో ఇరుక్కుపోవడం జరిగినది. ఇరుక్కుపోయిన హుప్పి ఆటోను జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్ స్థానికులతో కలిసి ఆ వాహనాన్ని బయటకు తీయడం జరిగినది.ఆ తర్వాత జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తర్లుపాడు మండల తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది..ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని గమనించి ఎలాంటి దుర్ఘటనలు మరలా జరగకుండా తొందరగా ఈ సమస్యను పరిష్కారం చేయవలసిందిగా కోరుచున్నామని తెలిపారు.





## శ్రీ బాలాజీ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ వారి సహకారంతో ఉచిత షుగరు రక్త పరీక్ష శిబిరం

### బాలాజీ డయాగ్నిస్టు మేనేజింగ్ డైరెక్టర్ పత్తి రవిచంద్ర తెలిపారు



మార్కాపురం నవంబర్ 6 శ్రీ చక్రమార్కాపురం.షుగర్ వ్యాధిగ్రస్తులు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యం పట్ల చైతన్యం మరియు అప్రమత్తత ఎంతో ముఖ్యం ఈ విషయాన్ని తెలియజేస్తూ ఉచిత షుగరు రక్త పరీక్ష శిబిరమును×శ్రీ బాలాజీ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ వారు చర్చి పక్కన. ఎమ్మెస్ నగర్ వారు ఈరోజు ఎస్ ఎన్ బృందావన్ అపార్ట్మెంట్స్ లో శిబిరమును నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ అధినేత శ్రీ పత్తి రవిచంద్ర మాట్లాడుతూ వారంలో ఒకరోజు పట్టణంలో ఉన్న అన్ని ప్రాంతాలలో ఈ ఉచిత షుగరు రక్తదాన శిబిరమును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంకు సహకరించిన పట్టణ ప్రముఖ ఆడిటర్ శ్రీ తోట సత్యనారాయణ , శ్రీకాంత్ గకి , చైతన్య కి ,మరియు అపార్ట్మెంట్ బాడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నవంబర్ 7న నిర్వహిస్తారు, క్యాన్సర్ వ్యతిరేకంగా పోరాటంలో ముందస్తుగా ఈ వ్యాధిని గుర్తించడం, నివారణమరియు చికిత్స యొక్క ప్రాముఖ్యతను ముఖ్యంగా తెలియజేస్తారు. భారతదేశ మాజీ కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ 2014లో ఈరోజునుప్రారంభించారు. అందరికీ స్ఫూర్తినిచ్చేందుకు సమాజంలో క్యాన్సర్ వ్యాధి బారిన పడి బతికిన వారి నిజ జీవిత కథలు మనకుచాలా ఉన్నాయి. భారత క్రికెటర్ యువరాజ్ సింగ్ కథ. అతను నవంబర్ 2011లోమెడియాస్టినల్ సెమినోమా అనే అరుదైన ఊపిరితిత్తుల క్యాన్సర్తో బాధపడుతున్నాడు. ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్లో అతని అద్భుతమైన ప్రదర్శన తర్వాత ఇది అందరిని షాకికి గురి చేసింది. యువరాజ్ ఈ శారీరక భావోద్వేగ పోరాటాన్ని ఎదుర్కొన్న విధానం చాలా మందికి స్ఫూర్తినిస్తుంది.నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త మేడమ్ క్యూరీ జయంతి సందర్భంగా నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1867లో పోలాండ్‌లోని వార్సాలో జన్మించిన మేరీ క్యూరీ రేడియం మరియు పోలోనియం ఆవిష్కరణకు మరియు క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ఆమె చేసిన అపారమైన కృషి గుర్తుండిపోతుంది. ఆమె చేసిన కృషి క్యాన్సర్ చికిత్స కోసం అణుశక్తి మరియు రేడియోథెరపీ అభివృద్ధికి దారితీసింది. భారతదేశం 2014 నుండి జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పాటిస్తోంది.ఈ రోజు క్యాన్సర్ నివారణ, గుర్తింపు మరియు చికిత్స గురించి ప్రజలలో అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

## రామచంద్రపురం పట్టణంలో బంద్ విజయవంతం

### కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని – అఖిల పక్షం పోరాటం. కోనసీమ వద్దు కాకినాడే ముద్దు.





రామచంద్రపురం , నవంబర్ 6 (శ్రీచక్ర) రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని అఖిల పక్ష (జెఏసీ) కి మద్దతుగా రామచంద్ర పురం చాంబర్స్ ఆఫ్ కామర్స్ పిలుపు మేరకు వర్తక, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, రవాణా సంస్థలు, బార్ అసోసియేషన్ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయి. ఉదయం ఆరు గంటల నుండి బంద్ ప్రారంభమైంది. రాజగోపాల్ సెంటర్ వద్దు నుండి ఎల్.ఐ.సీ ఆఫీస్ వరకు వాకర్స్, ప్రజా సంఘాలు, అఖిల పక్ష నాయకులుతో కలిసి వర్తక, వాణిజ్య , విద్యా సంస్థలు వారు షాపులు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. దీంతో జేఏసీ తలపెట్టిన గురువారం బంద్ పట్టణంలో విజయవంతం చేశారు. కోనసీమ వద్దు, కాకినాడ ముద్దు అనే నినాదాలతో పట్టణం మారు మ్రోగింది. ఈ బంద్ ను ఉద్దేశించి రామచంద్రపురం నియోజక వర్గ అఖిల పక్ష (జెఏసీ) కన్వీనర్ మాగాపు అమ్మి రాజు, కో– కన్వీనర్ బత్తుల సిద్ధూ, రామచంద్ర పురం చాంబర్స్ ఆఫ్ కామర్స్ నాయకులు పసుపు లేటి సత్తిబాబు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ రావు, వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాధంశెట్టి శ్రీధర్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అంకం శ్రీను, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నారపరెడ్డి బలరాం, ఎస్.కె.పీ.జి.ఎన్ ట్రస్ట్ ఛైర్మన్ నాయుడు మాష్టర్, కౌన్సిలర్ మధు, రామచంద్ర పురం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట శ్రీనివాస్, సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు పి.రాము తదితరులు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లాలో తప్పనిసరిగా విలీనం చేయాలని కోరుతూ ప్రజా ఆకాంక్ష మేరకు గత మూడు నెలలు నుండి అనేక ప్రజా ఉద్యమాలు అఖిల పక్ష (జెఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించారని. జెఏసీ నాయకులు జిల్లాల నియోజక వర్గం పునర్విభజన సబ్ కమిటీని కలిసి వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఉప సంఘం త్వరలో నివేదిక సీఎం కి ఇచ్చి కొత్త జిల్లాలు, నియోజక వర్గాలు ప్రకటించిందని. ఈ బంద్ ద్వారా రామచంద్రపురం నియోజక వర్గ ప్రజలు ప్రభుత్వానికి తమ హెచ్చరిక తెలియజేసారని, కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని నిర్ణయం పై రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తారని నాయకులు ఈసందర్భంగా ఆశ భావం వ్యక్తం చేశారు. లేని పక్షంలో ఇప్పటికే కాకినాడ జిల్లాకు అనుకూలంగా 52 గ్రామ పంచాయతీలు, రామచంద్రపురం మున్సిపాలిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేశారని. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని కాకినాడ జిల్లాలో కలిపే విషయంలో మంచి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. లేని పక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని నాయకులు అన్నారు. ఈ సంపూర్ణ బంద్ కు తమ మద్దతు ప్రకటించిన రామచంద్రపురం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి, నాయకులు పసుపులేటి సత్తిబాబు, ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి.వి రావు, బార్ అసోసియేషన్, ఆటో, టాక్సీ ఆటో, రెస్టారెంట్ అండ్ హోటల్ అసోసియేషన్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. భీమ శంకరం, సిపిఐ నాయకులు శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తుల వీరన్న శెట్టి, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, పీ. డీ.ఎస్. యూ నాయకులు కె.నవీన్, పి.వై.ఎల్ నాయకులు వి.నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మందపల్లి చిట్టిబాబు, సిపిఐ నాయకులు ప్రేమానందం శీలం గంగరాజు, పిల్లి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ కు ఫిజియోథెరపీ పరికరాలు పంపిణీ

### 3 లక్షల విలువైన పరికరాలు పంపిణీ
### భవిత కేంద్రానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం
### మంత్రి సుభాష్ తండ్రి సత్యం





రామచంద్రపురం, నవంబర్ 6( శ్రీచక్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం భవిత కేంద్రానికి రూ. 3 లక్షల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం గురువారం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు ఇసుజు మోటార్స్ ఇండియా ద్వారా భవితా కేంద్రానికి సుమారు 3 లక్షల సిఎస్ఆర్ నిధుల నుంచి సమకూర్చారు. ఈ పరికరాలను ఇసుజు కంపెనీ ప్రతినిధులు,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా అందించారు. ఈ పరికరాలు అందించడం ద్వారా మండలంలో ఉన్న తీవ్రస్థాయి, మంచానికే పరిమితమైన దివ్యాంగ పిల్లలకు మరుగైన ఫిజియోథెరపీ సేవలు మండల భవిత కేంద్రం ద్వారా అందించే అవకాశం కలుగుతుందని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రైవేటుగా ఫిజియోథెరపీ సేవలు పొందుతూ చాలా వ్యయాన్ని హెచ్చించడం జరిగిన కుటుంబాలకు ఇది ఊరటగా ఉంటుందని అన్నారు. మండలంలో ఉన్న ఫిజియోథెరపీ సేవలను అవసరమైన పిల్లలందరూ ఉపయోగించు కోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీ ప్రతినిధులు శంకర్ శ్రీనివాస్, ఓనో సుంగ్ ( జపాన్) సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం లు పాల్గొని భవిత సెంటర్కు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమం లోసమగ్రశిక్ష జిల్లా ఐఇ కోఆర్డినేటర్ ఎంవివి సత్యనారాయణ ,ఎంఈఓలు వీర రాఘవ రెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, మండల ప్రజా పరిషత్ అధికారిని పద్మజ్యోతి, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, అంకం శ్రీనివాస్, కవల నానాజీ, గోవిందు, ఏసుదాసు,భవిత కేంద్రం సిబ్బంది,మండల సిబ్బంది పాల్గొన్నారు.

## 48 కిలోల గంజాయి స్వాధీనం కశిం

కోట, నవంబరు,06(శ్రీ చక్ర):06.11.2025, సమయం ఉదయం 11:00 గంటలు సమయం లో , కశింకోట మండలం, అచ్చెర్ల జంక్షన్,వద్ద 48 కేజీల గంజాయిని సీఐ ఏ స్వామి నాయుడు స్వాధీనం చేసుకున్నట్లు గురువారం తెలిపారు.సీఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి మారుతి సుజికి కారు ఏపీ –31–బిటి –2489 (తెలుపు రంగు ) ముద్దాయిల వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ? నలుపు రంగు గల అరెస్ట్ అయిన ముద్దాయి అక్కపల్లి సుధాకర్ (36 )దుచ్చిర్తి గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా.పరారీ లో ఉన్న ముద్దాయి : సలాం రాజుపడాల్ ,బెన్నయ్య పడాల్ కొత్తూరు గ్రామం, దారకొండ పోస్ట్, గూడెం కొత్తవీధి మండలం.పైవారు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే ఈగిల్ టీమ్ (అనకాపల్లి యూనిట్), కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.స్వామినాయుడు వారి సమాచారం మేరకు, ఎసై లక్ష్మణరావు ఆద్వర్యంలో కానిస్టేబుల్‌లు ఎం.శ్రీనివాసరావు,హెచ్ . శ్యామ్ ప్రసాద్ మరియు హోమ్ గార్డ్ కే. రామకృష్ణ తదితర సిబ్బంది సహాయంతో అచ్చెర్ల జంక్షన్ సమీపంలో వాహన తనిఖీ నిర్వహించారు. తనిఖీ సమయంలో పై ముద్దాయిలు నిషేధిత గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించి, విచారించగా సదరు గంజాయిని తమిళనాడు చెందిన వారికి ఇచ్చుటకు వెళ్తున్నట్లు చెప్పినాడు. అంతట సదరు ఆసామిని పట్టుకొని, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.స్వామి నాయుడు ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలించినారు. పరారీలో ఉన్న ముద్దాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.సీఐ సోమునాయుడు తెలిపారు.



## స్త్రీ నిధి రుణాలతో స్వయం ఉపాధి చేసుకోండి ఏ జీ ఎం.ఉదయ్కుమార్




మార్కాపురం నవంబర్ 6 శ్రీచక్రమార్కాపురం స్త్రీ నిధి రుణాలను తీసుకొని స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని స్త్రీ నిధి ఏజీఎం ఉదయ్ కుమార్ కోరారు. పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో గల డ్వాక్రా బజార్ లో మండల డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది, వివో ఏ లో సమీక్షా సమావేశం ఏపిఎం పిచ్చయ్య గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం ఉదయ్ కుమార్, డిపిఎం దానం లు హాజరై సీసీలు, వివో ఏ లతో కలిసి స్త్రీ నిధి రుణ మంజూరు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏజిఎం మాట్లాడుతూ మార్కాపురం మండలానికి 10 కోట్ల రూపాయలు స్త్రీ నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు మంజూరు చేసేందుకు తాము సిద్ధమైనట్లు తెలిపారు. స్త్రీ నిధి రుణ నగదు మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. మండలంలో ఏ గ్రేడ్ గ్రామ సంఘానికి కోటి రూపాయలు, బి గ్రేడ్ గ్రామ సంఘానికి 90 లక్షల రూపాయలు, సీ గ్రేడ్ గ్రామ సంఘానికి ఎనభై లక్షలు, డి గ్రేడ్ గ్రామ సంఘానికి 70 లక్షల రూపాయలు రుణాలను మంజూరు చేసేందుకుప్రాజెక్టుఅనుమతిం చిందని తెలిపారు. ఈ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం పై అవగాహన స్వయం సహాయక సంఘాల మహిళల నగదు నిల్వ, అప్పు సమాచారం తెలియాలంటే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంపై అవగాహన కల్పించుకోవాలని సిఆర్పి సరళ తెలిపారు. పొదుపు గ్రూపులలో ఉండే మహిళలు వారి గ్రూపులలో వారి అప్పు ఎంత, వారు ప్రతి నెల దాచుకుంటున్న పొదుపు నగదు ఎంత అనే వివరాలను ఈ యాప్ ద్వారా వారికి వారి ఫోన్ లలో మాటల రూపంలో తెలియజేస్తుందని తెలిపారు. దీంతో గ్రూపు సభ్యురాలి కి ఆ గ్రూపు ఆర్థిక లావాదేవీలపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మన డబ్బులు మన లెక్కల యాప్ ద్వారా స్వయం సహాయక సంఘాలలో భవిష్యత్తులో ఆర్థిక లావాదేవీలలో పొరపాట్లు జరగకుండా ఉంటాయని తెలిపారు. పొదుపు సంఘంలో ఉన్న సభ్యురాలు తన సమస్యను ఫోన్ లో తమ వాయిస్ రికార్డింగ్ తో సెర్ప్ ఉన్నతాధికారులకు తెలియజేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్సి నాగభూషణం, సీసీలు నాగయ్య, మనో కుమారి, వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, అకౌంటెంట్ నాగమణి, వివో ఏలు పాల్గొన్నారు.


## స్త్రీ నిధి రుణాలతో స్వయం ఉపాధి చేసుకోండి ఏ జీ ఎం.ఉదయ్కుమార్

మార్కాపురం నవంబర్ 6 శ్రీచక్రమార్కాపురం స్త్రీ నిధి రుణాలను తీసుకొని స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని స్త్రీ నిధి ఏజీఎం ఉదయ్ కుమార్ కోరారు. పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో గల డ్వాక్రా బజార్ లో మండల డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది, వివో ఏ లో సమీక్షా సమావేశం ఏపిఎం పిచ్చయ్య గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం ఉదయ్ కుమార్, డిపిఎం దానం లు హాజరై సీసీలు, వివో ఏ లతో కలిసి స్త్రీ నిధి రుణ మంజూరు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏజిఎం మాట్లాడుతూ మార్కాపురం మండలానికి 10 కోట్ల రూపాయలు స్త్రీ నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు మంజూరు చేసేందుకు తాము సిద్ధమైనట్లు తెలిపారు. స్త్రీ నిధి రుణ నగదు మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. మండలంలో ఏ గ్రేడ్ గ్రామ సంఘానికి కోటి రూపాయలు, బి గ్రేడ్ గ్రామ సంఘానికి 90 లక్షల రూపాయలు, సీ గ్రేడ్ గ్రామ సంఘానికి ఎనభై లక్షలు, డి గ్రేడ్ గ్రామ సంఘానికి 70 లక్షల రూపాయలు రుణాలను మంజూరు చేసేందుకుప్రాజెక్టుఅనుమతించిందని తెలిపారు. ఈ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం పై అవగాహన స్వయం సహాయక సంఘాల మహిళల నగదు నిల్వ, అప్పు సమాచారం తెలియాలంటే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంపై అవగాహన కల్పించుకోవాలని సిఆర్పి సరళ తెలిపారు. పొదుపు గ్రూపులలో ఉండే మహిళలు వారి గ్రూపులలో వారి అప్పు ఎంత, వారు ప్రతి నెల దాచుకుంటున్న పొదుపు నగదు ఎంత అనే వివరాలను ఈ యాప్ ద్వారా వారికి వారి ఫోన్ లలో మాటల రూపంలో తెలియజేస్తుందని తెలిపారు. దీంతో గ్రూపు సభ్యురాలి కి ఆ గ్రూపు ఆర్థిక లావాదేవీలపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మన డబ్బులు మన లెక్కల యాప్ ద్వారా స్వయం సహాయకసంఘాలలోభవిష్యత్తులో ఆర్థిక లావాదేవీలలో పొరపాట్లు జరగకుండా ఉంటాయని తెలిపారు. పొదుపు సంఘంలో ఉన్న సభ్యురాలు తన సమస్యను ఫోన్ లో తమ వాయిస్ రికార్డింగ్ తో సెర్ప్ ఉన్నతాధికారులకు తెలియజేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్సి నాగభూషణం, సీసీలు నాగయ్య, మనో కుమారి, వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, అకౌంటెంట్ నాగమణి, వివో ఏలు పాల్గొన్నారు.




# వృత్తి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

## రూ.20 లక్షలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు మిషన్ లు అందజేత






రామచంద్రపురం, నవంబర్ 6( శ్రీచక్ర) విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలతోనే ఉన్నతమైన భవిష్యత్తు సాధ్యమని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఓనో సుంగ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సమకూర్చిన మూడు అధునాతన బిఎస్ 6 మిషన్లను బట్లపాలెం, ముక్తేశ్వరం, ద్రాక్షారామం పాలిటెక్నిక్ కళాశాలలకు ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా గురువారం అందజేశారు. రామచంద్రపురం ఉపాధి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇసుజు ప్రతినిధులు, ఉపాధి కార్యాలయం సీఈఓ రామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసంశెట్టి సత్యం మాట్లాడారు. రామచంద్రపురం నియోజవర్గంలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ తో పాటు, వారి ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇప్పటివరకు 29 జాబ్ మేళాలు నిర్వహించా మన్నారు. మంత్రి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ ప్రతినిధులు అందజేసిన ఈ మిషన్ల ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ను మెరుగుపరచుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ మాటను గౌరవించి మిషన్లు అందించిన కంపెనీ ప్రతినిధులను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా మంత్రి సుభాష్ సూచనల మేరకు ఈ మిషన్లు అందించడం జరిగిందన్నారు. తమ కంపెనీలో ఆంధ్రప్రదేశ్ నుంచి 83శాతం మంది ఉద్యోగులు పనిచేయడం విశేషం అన్నారు. ఉద్యోగం, ఉపాధి,నిరుద్యోగ నిర్మూలన, కోసం నిత్యం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి సుభాష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు,పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, కవల నానాజీ, ఏసుదాస్, పాలిటెక్నిక్ కళాశాలల సిబ్బంది, ఉపాధి కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు...

విజయవాడ, నవంబర్ 6, ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొందించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి? తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (ఇ.తీటజీ.జీజూ.ఐనీల.తిని )లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై

రాజమండ్రి, నవంబర్ 6, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు.



రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేంద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

# అమరావతి చుట్టూఓఆర్ఆర్

రాజమండ్రి, నవంబర్ 6, అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది.




# మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు ఈడీ షాక్.. బెట్టింగ్ యాప్ కేసులో ఆస్తులు అటాచ్..!



భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బెట్టింగ్ యాప్ కేసులో ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ సైట్ వన్ ఎక్స్‌బెట్ (1లీఃవబి)కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం (ఖఓఒం) కింద ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తిని, రూ.6.64 కోట్ల విలువైన రైనా మ్యూచువల్ ఫండ్స్‌ను జప్తు చేసేందుకు ఈడీ తాత్కాలిక ఉత్తర్వు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. దర్యాప్తు సమయంలో వారి వాంగ్మూలాలు నమోదు చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన పలు కేసులను ఈడీ ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నది. ఇలాంటి బెట్టింగ్ యాప్స్ చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు దోహదపడుతాయని కేంద్ర దర్యాప్తు సంస్థ భావిస్తున్నది. ఈ యాప్‌లో లక్షలాది మంది వ్యక్తులు, పెట్టుబడిదారులను రూ.కోట్లు మోసం చేశాయని, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. బెట్టింగ్స్ యాప్స్‌కు మద్దతుగా పలువురు ప్రముఖ సినీతారలు, క్రికెటర్లు ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఇప్పటికే నమోదైన కేసుల ఆధారంగా రంగంలోకి విచారణ జరుపుతున్నది. ఇందులో భాగంగా పలువురు సినీ తారలు, మాజీ క్రికెటర్ల పాత్రపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఇప్పటికే పలువురు నటీనటులు, క్రికెటర్లకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. 1లీఃవబి, దాని ప్రతినిధులను బెట్టింగ్‌ను ప్రోత్సహించేలా ఇద్దరు మాజీ క్రికెటర్లతో ఎండార్స్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లుగా ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరితో పాటు ఇదే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో గతంలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటీనటులు సోనుసూద్, ఊర్వశి రౌతేలా, మిమి చక్రవర్తి, అంకుష్ హజ్రాతో పాటు పలువురిని ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# ఫైనల్ వేదిక ఖరారు.. ఆందోళనలో టీమిండియా ఫ్యాన్స్!

భారత్ వేదికగా వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో జరగనున్న పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ వేదిక ఖరారైనట్లు తెలుస్తోంది. దేశంలోనే అతిపెద్ద గ్రౌండ్ అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఫైనల్ వేదికగా ఖరారు చేసినట్లు సమాచారం. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ముగిసిన నేపథ్యంలో టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్‌పై ఐసీసీ కసరత్తులు చేస్తోంది.ఈ క్రమంలోనే ఆతిథ్య దేశం అయిన భారత్ వేదికల ఎంపికపై కార్యచరణను మొదలుపెట్టింది. ఫైనల్‌తో సహా లీగ్ మ్యాచ్‌లకు సంబంధించిన వేదికల వివరాలతో కూడిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఐసీసీకి బీసీసీఐ సమర్పించాల్సి ఉంటుంది. ఈ డ్రాఫ్ట్ షెడ్యూల్‌పై సభ్యదేశాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఐసీసీ మార్పులు చేర్పులు చేస్తుంది. ఆ తర్వాతే షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటిస్తారు. తాజా నివేదికల ప్రకారం ఫిబ్రవరి 6 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ 2026 జరగనున్నట్లు తెలుస్తోంది.టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి అహ్మదాబాద్, కోల్‌కతా, చెన్నై, ముంబై నగరాలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో వేదికగా 6 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇరు దేశాల క్రికెట్ బోర్డుల పరస్పర అంగీకారం కారణంగా పాకిస్థాన్ మ్యాచ్‌లు శ్రీలంక వేదికగా జరగనున్నాయి. శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలె, గాలే వేదికగా టీ20 ప్రపంచకప్ 2026 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే తుది పోరుకు కొలంబో ఆతిథ్యం ఇవ్వనుంది.అహ్మదాబాద్‌లో ఫైనల్ అంటే భారత



అభిమానులు జంకుతున్నారు. గతంలో ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023లో భారత్ ఓడింది. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఫైనల్లో ఆసీస్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది. ఈ క్రమంలోనే ఫైనల్‌ను అచ్చొచ్చిన ముంబై వేదికగా నిర్వహించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.ఎన్నడూ లేని విధంగా ఈ టోర్నీలో మొత్తం 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. గ్రూప్ స్టేజ్‌లో ఐదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్‌లు చేయనున్నారు. రౌండ్ రాబిన్ పద్దతిన ప్రతీ జట్టు తమ గ్రూప్‌లోని మిగిలిన జట్లతో తలపడుతుంది. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. రౌండ్ రాబిన్ పద్దతిలో ప్రతీ జట్టు తమ ప్రత్యర్థితో తలపడుతుంది. రెండు గ్రూప్స్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీఫైనల్లో గెలిచిన జట్లు ఫైనల్ చేరుతాయి.టీ20 ప్రపంచకప్ వేదికలకు సంబంధించిన షార్ట్ లిస్ట్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన మైదానాలు లేవు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంతో పాటు వైజాగ్‌లోని ఏసీ-వీడీసీఏ క్రికెట్ స్టేడియాలను ఎంపిక చేయలేదు. దాంతో తెలుగు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు మైదానాలకు మ్యాచ్‌లు కేటాయించాలని కోరుతున్నారు.

# కెప్టెన్‌గా తిలక్ వర్మ.. కోహ్లీ, రోహిత్‌కు నో ఛాన్స్!

సౌతాఫ్రికా-ఏ జట్టుతో మూడు అనధికార వన్డేలు ఆడే భారత్-ఏ జట్టును బీసీసీఐ ప్రకటించింది. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ గాయంతో భారత జట్టుకు దూరమవడంతో భారత్-ఏ సారథిగా తెలుగు తేజం తిలక్ వర్మను ఎంపిక చేసింది. బుధవారం తిలక్ వర్మ సారథ్యంలో 15 మంది సభ్యుల గల భారత్-ఏ జట్టు వివరాలను బీసీసీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. నవంబర్ 13, 16, 19 తేదీల్లో జరిగే ఈ మూడు అనధికార వన్డేల్లో భారత్-ఏ జట్టును తిలక్ వర్మ నడిపించనున్నాడు.టీమిండియా వెటరన్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ అనధికార వన్డే సిరీస్ ఆడుతారని ప్రచారం జరిగింది. కానీ ఈ ఇద్దరూ ఆటగాళ్లు ఈ అనధికార సిరీస్‌కు ఎంపికవ్వలేదు. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు సన్నాహకంగా ఈ అనధికార సిరీస్ జరగనుంది. మ్యాచ్ ప్రాక్టీస్ కోసం కోహ్లీ, రోహిత్ బరిలోకి దిగుతారని వార్తలు వచ్చాయి. కానీ సెలెక్టర్లు కుర్రాళ్లకే ప్రాధాన్యత ఇచ్చారు.భారత ద్వితీయ శ్రేణి ఆటగాళ్లు అయిన రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, ఇషాన్ కిషన్ హర్షిత్ రాణాలు ఈ సిరీస్‌లో చోటు దక్కించుకుంది. వీరితో అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్‌లు కూడా ఎంపికయ్యారు. ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, విప్రజ్ నిమ్, ప్రభ్ సిమ్రాన్ వంటి ఐపీఎల్ స్టార్లకు కూడా ఈ జట్టులో చోటు దక్కింది. నవంబర్ 30, డిసెంబర్ 3, 6 తేదీల్లో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ జరగనుంది. డిసెంబర్ 9, 11, 14,17,19 తేదీల్లో ఐదు టీ20 మ్యాచ్‌లు జరగుతాయి. టీ20 సిరీస్ ఆడే భారత జట్టును ఇంకా ప్రకటించలేదు.భారత్-ఏ జట్టు: తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, ఇషాన్ కిషన్, ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, విప్రజ్ నిగమ్, మానవ్ సుతార్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్.





# అక్షర్ పటేల్‌కు తొలి వికెట్.. పవర్ ప్లేలో ఆస్ట్రేలియా స్కోర్..!



భారత్ నిర్దేశించిన భారీ ఛేదనలో ఆస్ట్రేలియాకు అక్షర్ పటేల్ షాకిచ్చాడు. దంచికొడుతున్న డేంజరస్ ఓపెనర్ మాథ్యూ షార్ట్(25)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో.. పరుగులు వద్ద ఆతిథ్య జట్టు తొలి వికెట్ కోల్పోయింది. మొదట అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసకొని టీమిండియా అతడి వికెట్ సాధించింది. ఆతర్వాత వచ్చిన జోష్ ఇంగ్లిస్(10) బుమ్రా ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు. దాంతో.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి ఆసీస్ 48 పరుగులు చేసింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ 13 పరుగులతో క్రీజులో ఉన్నాడు.టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేదు. మిడిలార్డర్ చేతులెత్తేగా టీమిండియా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి167 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(28) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(46) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.ఫామ్ లేమితో తంటాలు పడుతున్న గిల్.. ఎట్టకేలకు క్రీజులో నిలిచి జట్టును ఆదుకున్నాడు. మిడిలార్డర్‌లో శివం దూబే(22), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(20)లు ఫర్వాలేదనిపించారు. ఆఖర్లో అక్షర్ పటేల్(21 నాటౌట్) ధనాధన్ ఆడడంతో టీమిండియా పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది.

# రాష్ట్రపతిని కలిసిన భారత మహిళల జట్టు.. కప్‌ను ద్రౌపది ముర్ముకు అందించిన హర్మన్‌ప్రీత్..!



ఐసీసీ వన్డే ప్రపంచకప్ విజేత భారత మహిళల జట్టు గురువారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా చారిత్రక విజయం సాధించిన జట్టును రాష్ట్రపతి అభినందించారు. ప్రధానిని ఆయన నివాసంలో బుధవారం టీమిండియా కలిసిన విషయం తెలిసిందే. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమిండియా 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి టైటిల్‌ను సాధించింది. ఈ సందర్భంగా భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ భారత జట్టు జెర్సీని ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ముకు అందించారు. మహిళలు చరిత్ర సృష్టించారని, యువ తరానికి ఆదర్శంగా నిలిచారంటూ జట్టును ద్రౌపది ముర్ము అభినందించారు.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. తమకు ఈ టోర్నీ ప్రత్యేకమైందని తెలిపింది. టీమ్ గొప్ప విషయం ఏమిటంటే.. ఐసీసీ వరల్డ్ కప్ భారత్‌లో జరుగుతుందని తెలిసిన క్షణం నుంచి.. ఏదేమైనా దేశం కోసం ఈ ట్రోఫీని గెలుస్తామని తామంతా నిర్ణయించుకున్నామని పేర్కొంది. ఈ రోజు మా జీవితంలోని అతిపెద్ద క్షణాన్ని మీతో పంచుకోవడం అద్భుతంగా అనిపిస్తుందని.. రాష్ట్రపతి భవన్‌కు మరోసారి పిలిచినందుకు ధన్యవాదాలు తెలిపింది. ట్రోఫీని ప్రెసిడెంట్‌కు అందించడం గౌర్వంగా ఉందని హర్మన్ చెప్పింది.

# కొంపముంచిన శుభ్‌మన్ గిల్ జిడ్డు బ్యాటింగ్!



ఆస్ట్రేలియాతో నాలుగో టీ20లో భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది.అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో వికెట్ పడగొట్టారు

# ముగిసిన భారత్ బ్యాటింగ్.. ఆసీస్ లక్ష్యం ఎంతంటే..

క్వీన్స్‌ల్యాండ్: ఐదు టి-20ల సిరీస్‌లో భాగంగా గురువారం ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టి-20లో భారత్ బ్యాటింగ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ నేపథ్యంలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ ప్రత్యర్థికి భారత లక్ష్యాన్ని ముందుంచడంలో విఫమైంది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు... అభిషేక్(28), దూబే (22), సూర్య (20)లు ఫర్యాలేదనిపించారు. శుభ్‌మాన్ గిల్ 39 బంతుల్లో 46 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేకపోయారు. దీంతో భారత్ నిర్ణీత



20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 167 పరుగులు చేసింది. ఆసీస్ బౌలింగ్‌లో ఎల్లీస్, జంపా చెరి మూడు, బార్ట్‌లెట్, స్లోయినస్ తలో వికెట్ తీశారు.

# నిద్ర లేచిన వెంటనే కడుపునొప్పికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు..



%ఎవరికైనా కడుపు నొప్పి రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. రుతుస్రావం సమయంలో కడుపు నొప్పి సంకేతాలను మహిళలు గమనించవచ్చు. అదనంగా, అనేక రకాల కడుపు నొప్పులు ఉన్నాయి.కడుపు నొప్పి అనేది నిద్రలో ఉన్నప్పుడు ఎక్కువగా బాధిస్తుంది. ఇది మలబద్ధకానికి సంకేతాలు కూడా కావచ్చు. లేదా గ్యాస్ సమస్యలు, జీర్ణ సమస్య కావచ్చు. వీటిలో ఏది మనల్ని ప్రభావితం చేసిందో తెలుసుకోవడానికి సాధారణ నొప్పులు క్రింద విధంగా ఉన్నాయి.పొత్తికడుపులో మన కడుపు ఎందుకు నొప్పి పుడుతుందో చెప్పటం కష్టం. కానీ నొప్పి ఎక్కడ ఉందో మీరు ఊహించవచ్చు. పొత్తికడుపులో నొప్పి గౌట్ సంబంధిత సమస్యలు వల్ల కావచ్చు. మీకు ఉదయం పూట కడుపు నొప్పి ఉంటే, మీరు బాత్రూమ్ కు వెళ్ళాల్సిన సమయం అని అర్థం.నొప్పి ఉన్నప్పుడు ఇది పనిచేస్తుందా? శరీరంలో నొప్పి ఉంటే తర్వాత మీరు దేనిగురించైనా ఆలోచించగలరా? అది కూడా కడుపు నొప్పి. కడుపు నొప్పులు చాలా తీవ్రమైన నొప్పులలో ఒకటి. కాబట్టి మీరు దానిని గుర్తించినప్పుడు ఇబ్బంది ఉంటే వెంటనే వైద్యుడిని కలవండి. నొప్పి ఎక్కువగా ఉంటే, ఆసుపత్రికి వెళ్లడం మంచిది.ఇతర కారణాలు?పార్టీలకు వెళ్ళేటప్పుడు ఫుడ్ పాయిజనింగ్ ఒక సాధారణ పరిస్థితి. చెడిపోయిన ఆహారాలు లేదా సరిగా ప్రాసెస్ చేయని ఆహారాన్ని తిన్నప్పుడు అవి మన కడుపుకు సరిపోకపోవచ్చు. అదే జరిగితే మోషన్స్ సమస్య ఎక్కువగా ఉంటుంది, కొంత మందికి వాంతులు కూడా అవుతాయి.అల్పాహారం మానవద్దు మీకు కడుపు నొప్పి ఉంటే ఎప్పుడూ అల్పాహారం మానేయవద్దు. కేవలం గ్యాస్పింగ్ కావచ్చు. కానీ సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినడం వల్ల ఎటువంటి హాని జరగదు. ఆయిల్ ఫుడ్స్, ఫ్రైడ్ ఫుడ్స్ మరియు టోస్ట్ బ్రెడ్ కూడా మానుకోండి.కాఫీ వద్దు అని చెప్పండి కాఫీ వద్దు అని చెప్పండి పొట్ట నొప్పి సమస్యలు ఉన్నప్పుడు కడుపు లోపల ఆమ్ల స్రావం ఎక్కువగా ఉన్న క్షణాల్లో కాఫీని మానుకోండి. మీరు కాఫీకి బానిసలైతే, రెండవ కాఫీకి నో చెప్పండి.ఫిట్నెస్ ఉదయం కడుపులో అసౌకర్యాన్ని నివారించడానికి వ్యాయామం మీకు సహాయపడుతుంది. వ్యాయామం చేసిన తర్వాత కూడా నొప్పి పోకపోతే, నొప్పి ఆగే వరకు వేచి ఉండండి. ఎందుకంటే తక్షణ ప్రయోజనం మాత్రలు తీసుకోండినొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రలు తీసుకోవచ్చు. అదే సమయంలో, మాత్రలు అతిసారానికి కారణమవుతాయి. మీకు విరేచనాలు ఉంటే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించడం మాత్రమే ఎంపిక.గ్యాస్ పిల్ మీకు కడుపు నొప్పి ఎక్కువగా ఉంటే, మీరు ఖచ్చితంగా శ్వాసలో ఇబ్బందులు ఉంటాయి. అందుకు తగినంత మాత్రలు తీసుకోవడం దీనికి తగిన ఔషధం.ఆమ్ల ఏజెంట్లు కొన్ని రకాల మాత్రలు శరీరం వేడెక్కినట్లు కనిపిస్తాయి, ఇవి కడుపులోని ఆమ్ల కార్యకలాపాలను నియంత్రించడంలో సహాయపడతాయి. విరేచనాలకు తాత్కాలిక తక్షణ ఉపశమనం అందిస్తుంది. సహజమైన ఇంటి నివారణలుపిప్పరమింట్ ఆయిల్ మరియు అల్లం పసుపు పొట్టనొప్పి సమస్యలకు ఇది మంచిది. అలాగే, పొట్టలో గ్యాస్ సమస్యల వల్ల మీకు కడుపు నొప్పి ఉంటే, పుదీనా ఆయిల్ ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.హీట్ ప్యాడ్ హీట్ ప్యాడ్ అని పిలువబడే తాపన ప్యాడ్ను ఉపయోగించడం ద్వారా కడుపు నొప్పిని నియంత్రించవచ్చు. జీర్ణశయాంతర వ్యాధులకు ఇది మంచిది.కార్యాలయానికి సెలవు చెప్పండి మీరు ఇంట్లో ఉన్నప్పుడు కడుపు నొప్పిని నివారించవచ్చు. ఆఫీసు



# ఆయుర్వేదంలో హెయిర్ ఆయిల్ ఎలా అప్లై చేయాలో తెలుసుకోండి



ఆయుర్వేదం చాలా పురాతన వైద్య చికిత్స మరియు భారతదేశంలో వేలాది సంవత్సరాలుగా ఉపయోగించబడుతోంది. వ్యాధికి మాత్రమే కాకుండా, ఆ శరీరానికి వ్యతిరేకంగా పోరాడగల ఏకైక శరీరం ఆయుర్వేదం. ఆ విధంగా ఆయుర్వేదం బట్వాడా చేయడానికి కొద్దిగా నెమ్మదిగా ఉంటుంది, కానీ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం, మన రోజువారీ ఆహారం కూడా ప్రస్తావించబడింది. జుట్టు మరియు శరీరానికి నూనె ఎప్పుడు రాయాలో ఆయుర్వేదం స్పష్టంగా పేర్కొంది.రోజూ ఆయిల్ మసాజ్ పొందడం వల్ల శరీరంపై పెద్దగా ప్రభావం ఉండదు. ప్రమాదం లేదా ఇతర తీవ్రమైన సమస్య సంభవించినప్పుడు, ఇది చాలా నష్టాన్ని నివారిస్తుంది. ఆయిల్ మసాజ్ చేసే వ్యక్తి శరీరం చాలా ఆహ్లాదకరమైన, దృఢమైన అవయవాలు మరియు వృద్ధాప్యం ఉన్నప్పటికీ ఇది చాలా బలంగా మరియు ప్రకాశవంతంగా ఉంటుంది. ”నూనె నెత్తిమీద మరియు జుట్టుకు నూనె రాయడం ఒక పురాతన మరియు సాంప్రదాయ పద్ధతి. ఇది జుట్టు యొక్క నాణ్యత మరియు బలాన్ని మెరుగుపరుస్తుంది. తలకు నూనె రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో చూద్దాం.తలకు నూనె రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు (సీల్ ఆయిల్)జుట్టు చాలా మందంగా, మృదువుగా మరియు ప్రకాశవంతంగా పెరగడానికి సహాయపడుతుంది.నూనెతో తలను స్పర్శిస్తూ మసాజ్ చేయడం వల్ల అవయవాలకు ఉపశమనం చేయడానికి మరియు ఉత్తేజపరిచేందుకు సహాయపడుతుంది.ముఖ జుట్టును తొలగిస్తుంది.స్కాప్ మసాజ్ కోసం భుంగరాజ ఆయిల్, బ్రాహ్మి ఆయిల్ మరియు హెల్తీ హెయిర్ ఆయిల్స్ చాలా మంచివి.తలపై నూనె మసాజ్ చేయడం ద్వారా గరిష్ట ప్రయోజనం పొందడం కోసం ఇది సరైన విధానం మరియు సమయం. మీరు ఏ రకమైన మరియు ఎలా ఉండాలనుకుంటున్నారో దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు ఎలాంటి లాభం పొందాలనుకుంటున్నారో దానిపై ఆధారపడి ఉంటుంది. ఇక్కడ ఆయిల్ స్ప్రేయర్ ఉందిపద్ధతులు మరియు దాని యొక్క కొన్ని ప్రయోజనాల గురించి మేము మీకు చెప్తాము.జుట్టు నాణ్యతను మెరుగుపరచడానికి జుట్టు పెరుగుదల సరైనది అయితే, చివరలు చిట్లకపోతే, మృదువైన మరియు ప్రకాశవంతమైన జుట్టు ఉంటే జుట్టు రాలడం మెరుగుపడుతుంది, జుట్టు తెల్లబడటం అకాల సమస్య కాదు. రాత్రి పడుకునే ముందు జుట్టు, తలకు నూనె రాయాలి. రాత్రిపూట వదిలేసి, ఉదయాన్నే లేచి, శాంపుతో తల స్నానం చేసి జుట్టును శుభ్రం చేసుకోవాలి. మీరు మీ జుట్టును కడుక్కోవాలనుకున్నప్పుడు, మీరు తలస్నానం చేయడానికి ముందే నూనె రాయవచ్చు. తర్వాత గంట రెండు గంట తర్వాత తలస్నానం చేయాలి. మీ జుట్టును వారానికి రెండు లేదా మూడు రోజులు మాత్రమే కడగాలి.కొంతమంది జుట్టు కడిగిన తర్వాత కూడా నూనె రాస్తారు. కానీ అలా చేయడం సరికాదు. జుట్టు దుమ్ము మరియు కలుషితమైన వాతావరణ కణాలను ఆకర్షించగలదు. ఇంట్లో ఉంటే మీ జుట్టుకు కొద్దిగా నూనె వేయవచ్చు. మీరు జుట్టు పెరుగుదలను కోరుకుంటే, మీరు దానిని తలకు, హెయిర్ బేస్ మరియు మొత్తం జుట్టుకు అప్లై చేయవచ్చు. మీరు తలకు నూనె రాయడానికి ముందు కొంచెం వేడి చేయండి. కానీ మీకు పిత్త అసమతుల్యత, తలనొప్పి లేదా తలలో దద్దుర్లు ఉంటే నూనె చికిత్సను విస్మరించాలి.చుండ్రు నుండి ఉపశమనం పొందటానికి మీరు తలలో చుండ్రుతో చిరాకుపడితే, మీరు క్రమం తప్పకుండా నూనె రాస్తే చుండ్రును




వదిలించుకోవచ్చు.దీని కోసం మీరు వేపనూనె మరియు కొద్దిగా చేదు రుచి వంటి ముఖ్యమైన నూనెలను ఉపయోగించవచ్చు. స్నానం చేయడానికి ముందు ఈ నూనెను తలకు రాసి మరియు జుట్టు మీద ఒక గంట పాటు అలాగే ఉంచండి. దీని తర్వాత జుట్టును వేడి నీటితో శుభ్రం చేసుకోవాలి.తలనొప్పిని తగ్గించడానికి ఆయుర్వేద నూనెలతో తలనొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు లేదా మీరు డాక్టర్ సలహాతో ఉపయోగించవచ్చు.సాయంత్రం, 6 గంటలకు నూనె వేయాలి. ఎందుకంటే తలనొప్పి సాధారణంగా ఆర్థరైటిస్‌తో వస్తుంది మరియు ఈ సమయంలో నొప్పి ప్రారంభం అవుతుంది. ఈ సమయంలో సరిగ్గా నూనె పోయేలా చూసుకోండి. సరిగ్గా నిద్రపోవడానికి మీరు నిద్రవేళకు అరగంట ముందు మీ తలను నూనెతో మసాజ్ చేస్తే, మీకు ఖచ్చితంగా మంచి నిద్ర వస్తుంది. మీరు నువ్వుల నూనెను ప్రభావవంతంగా వాడాలి. తెల్ల జుట్టు, బట్టతల, అకాల జుట్టు తెల్లబడటం మరియు తలనొప్పి చెబుతోంది.కేరళలోని చాలా ఆయుర్వేద చికిత్స కేంద్రాలు నువ్వుల నూనెను ఎక్కువగా ఉపయోగిస్తాయి.నువ్వుల నూనెకు ప్రత్యామ్నాయం కొబ్బరి నూనె.



# 12వారాలపాటు రాత్రి నిద్రపోయే ముందు దీన్నిటేబుల్ స్పూన్ తాగండి .. పొట్టకొవ్వు మాయమైపోతుంది?




ఆపిల్ సైడర్ వెనిగర్ పాక మరియు వైద్య ప్రపంచంలో వందల సంవత్సరాలుగా బాగా ప్రాచుర్యం పొందింది. ఆపిల్ సైడర్ వెనిగర్ లో నీరు, విటమిన్లు, ఖనిజాలు మరియు ఇతర ఆమ్లాల జాడలను కలిగి ఉంటుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ గతంలో పొందడం చాలా కష్టం. కానీ ఇప్పుడు ఇది అన్ని సూపర్ మార్కెట్లలో సులభంగా లభిస్తుంది. ఈ ఆపిల్ సైడర్ వెనిగర్ చాలా మంది ఉపయోగించారు. కానీ దాని ఉపయోగం మరియు ప్రయోజనాలు గురించి చాలా మందికి తెలియవు, కాబట్టి దీని గురించి తెలుసుకోవడం చాలా అవసరం. మీరు ఇకపై సూపర్ మార్కెట్‌కు వెళితే, క్రమం తప్పకుండా ఆపిల్ సైడర్ వెనిగర్ కొనండి. ఎందుకంటే శరీరానికి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. మనకు తెలియని కొన్ని అద్భుతమైన ప్రయోజనాలు ఇందులో దాగి ఉన్నాయి. ప్రతి రాత్రి పడుకునే ముందు దీనిని తీసుకుంటే, మీకు శరీరంలో చాలా సమస్యలు పరిస్కరింపబడుతాయి. ఇప్పుడు నిద్రవేళకు ముందు ఆపిల్ సైడర్ వెనిగర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూద్దాం. రక్తంలో చక్కెర తగ్గుతుంది వైద్య అధ్యయనం ప్రకారం, ఆపిల్ సైడర్ వెనిగర్ తిన్న ఆహారం త్వరగా జీర్ణం చేసి కడుపును కాళీ చేసే శక్తిని కలిగి ఉంటుంది. అందువల్ల, రాత్రిపూట దీనిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తుంది. అలాగే, భోజనానికి ముందు ఆపిల్ సైడర్ వెనిగర్ తాగడం వల్ల ఇన్సులిన్ సున్నితత్వం పెరుగుతుంది మరియు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది ఆపిల్ సైడర్ వెనిగర్ కొవ్వు స్తబ్దతను తగ్గిస్తుంది, ఆకలిని కలిగి ఉంటుంది, జీర్ణక్రియ ఆలస్యం చేస్తుంది ఇది శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించి ఆకలి హార్మోన్ విడుదలను ఆలస్యం చేస్తుంది. ఒక వ్యక్తి పడుకునే ముందు 12 వారాల పాటు 1 టేబుల్ స్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ తాగితే, మీకు తక్కువ ఉదర కొవ్వు ఉన్నట్లు మీరు కనుగొనవచ్చు. నోటి ఆరోగ్యం ఆపిల్ సైడర్ వెనిగర్ నోటిలోని వాసనను కలిగించే నోటిలోని బ్యాక్టీరియాను తగ్గించే సామర్థ్యం కలిగి ఉంటుంది. నిద్రవేళకు ముందు 1 గ్లాసు నీటిలో 1 టేబుల్ స్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ మరియు కొద్దిగా నిమ్మరసం తాగడం వల్ల నోటిలోని బ్యాక్టీరియా తగ్గుతుంది మరియు ఉదయం నోటి వాసన తగ్గుతుంది. ఎక్కిళ్ళు సమస్య ఆపిల్ సైడర్ వెనిగర్ గొంతులోని నరాలను ఉత్తేజపరుస్తుంది, ఇది ఎక్కిళ్ళకు కారణమవుతుంది మరియు నిమిషాల వ్యవధిలో ఎక్కిళ్ల సమస్యను పరిష్కరిస్తుంది. మీరు చేయాల్సిందల్లా 1 టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ తాగడం. సైనస్ నుండి ఉపశమనం మీకు తరచుగా వికారం ఉంటే, కొద్దిగా ఆపిల్ సైడర్ వెనిగర్ త్రాగాలి. ఆపిల్ సైడర్ వెనిగర్ లో విటమిన్ బి, పొటాషియం మరియు మెగ్నీషియం ఉన్నాయి, ఇవి సైనసిటిస్ నుండి ఉపశమనం పొందటానికి మరియు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోవడానికి సహాయపడతాయి. కడుపు నొప్పి నిద్రపోయేటప్పుడు మీ కడుపులో నొప్పి లేదా అసౌకర్యం అనిపిస్తే, 1 టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ తో 1 కప్పు వెచ్చని నీటితో కలపండి. ఇది ఎలాంటి కడుపు నొప్పి సమస్యనైనా తొలగిస్తుంది. జీర్ణక్రియ డిజార్డర్ ఆపిల్ సైడర్ వెనిగర్ అజీర్ణ సమస్యను సరిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. మీరు రాత్రిపూట దీనిని నివారించడానికి, 1 టేబుల్ స్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ 1 టీస్పూన్ తేనె మరియు వెచ్చని నీటితో కలిపి పడుకునే ముందు త్రాగాలి. పాదాల తిమ్మిరి పొటాషియం లోపం వల్ల పాదాల కండరాల తిమ్మిరి వస్తుంది. అయితే, రోజూ ఆపిల్ సైడర్ వెనిగర్ తాగడం ద్వారా ఈ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ లో పొటాషియం అధికంగా ఉంటుంది.



# మీరు కాఫీని ఇష్టపడుతున్నారా?రోజుకు మూడు కప్పుల కాఫీ మధుమేహం నుండి మిమ్మల్ని కాపాడుతుంది



మీరు కాఫీని ఇష్టపడతే, ఇక్కడ మీకు కొన్ని శుభవార్తలు ఉన్నాయి. టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడానికి కాఫీ సహాయపడుతుందని పరిశోధకులు కనుగొన్నారు – కాని ఫిల్టర్ చేసిన కాఫీ మాత్రమే, ఉడికించిన కాఫీ కాదు.జర్నల్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్ లో ప్రచురించబడిన ఈ అధ్యయనం, కాఫీ తయారీ పద్ధతి యొక్క ఎంపిక ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని ప్రభావితం చేస్తుందని చూపిస్తుంది.ఫిల్టర్ చేసిన కాఫీ మరియు ఉడికించిన కాఫీ యొక్క ప్రభావాల మధ్య తేడాను గుర్తించడంలో సహాయపడటానికి ఒక నవల పద్ధతిని ఉపయోగించి, చామర్స్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ మరియు స్వీడన్లోని ఉమియా విశ్వవిద్యాలయం నుండి కనుగొన్నవి ఈ కనెక్షన్ గురించి కొత్త అంతర్దృష్టిని అందిస్తున్నాయి. “అధ్యయనంలో పాల్గొన్న వారి రక్తంలో ‘బయోమార్కర్స్’ అనే నిర్దిష్ట అణువులను వారు గుర్తించారు, ఇది వివిధ రకాలైన కాఫీని తీసుకోవడాన్ని సూచిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని లెక్కించేటప్పుడు ఈ బయోమార్కర్లను విశ్లేషణ కోసం ఉపయోగిస్తారు'' అని అధ్యయన పరిశోధకుడు ఉమియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ రికార్డ్ ల్యాండ్‌బర్గ్ చెప్పారు.టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించే విషయంలో”టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించే విషయంలో ఫిల్టర్ చేసిన కాఫీ సానుకూల ప్రభావాన్ని చూపుతుందని మా ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా చూపిస్తున్నాయి. కాని ఉడికించిన కాఫీకి ఈ ప్రభావం ఉండదు” అని ల్యాండ్‌బర్గ్ తెలిపారు.ఈ బయోమార్కర్ల వాడకంతో,ఈ బయోమార్కర్ల వాడకంతో, పరిశోధకులు రోజుకు రెండు మూడు కప్పుల ఫిల్టర్ చేసిన కాఫీని తాగినవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 60 శాతం తక్కువగా ఉందని, రోజూ ఒక కప్పు కంటే తక్కువ ఫిల్టర్ చేసిన కాఫీని తాగిన వ్యక్తుల కంటే చూపించగలిగారు.ఉడికించిన కాఫీ వినియోగం అధ్యయనంలో ఉడికించిన కాఫీ వినియోగం అధ్యయనంలో డయాబెటిస్ ప్రమాదంపై ఎలాంటి ప్రభావం చూపలేదు.ఉడికించిన మరియు ఫిల్టర్ చేసిన కాఫీకి డయాబెటిస్ ప్రమాదాన్ని వేరు చేయడానికి, క్లాసిక్ డైటరీ ప్రశ్నావత్రాలతో కలిపి మెటబోలోమిక్స్ అనే కొత్త టెక్నిక్ ఉపయోగించబడింది.”మెటబోలోమిక్స్ అనేది ఒక అద్భుతమైన సాధనం, ఇది నిర్దిష్ట ఆహారాలు మరియు పానీయాల తీసుకోవడం సంగ్రహించడానికి మాత్రమే కాదు, ఆ తీసుకోవడం ప్రజల జీవక్రియపై చూపే ప్రభావాలను అధ్యయనం చేయడానికి కూడా. కొన్ని ఆహారాలు వ్యాధి ప్రమాదాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే దాని వెనుక ఉన్న యంత్రాంగాలపై ముఖ్యమైన సమాచారాన్ని మేము పొందవచ్చు,” స్టడీ లీడ్ రచయిత లిన్ షి అన్నారు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారంపరిశోధకుల అభిప్రాయం ప్రకారం, కాఫీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను మాత్రమే కలిగిస్తుందని చాలా మంది తప్పుగా నమ్ముతారు. ఉడకబెట్టిన కాఫీ గుండె మరియు వాస్కులర్ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని మునుపటి అధ్యయనాలు చూపించాయి, ఉడకబెట్టిన కాఫీలో లభించే ఒక రకమైన అణువు డైటెర్పెనెస్ ఉండటం వల్ల.”కానీ మీరు కాఫీని ఫిల్టర్ చేసినప్పుడు,”కానీమీరు కాఫీని ఫిల్టర్ చేసినప్పుడు, డైటర్పెనెస్ వడపోతలో బంధించబడిందని తేలింది. ఫలితంగా, వివిధ ఫినోలిక్ పదార్థాలు వంటి అనేక ఇతర అణువుల ఆరోగ్య ప్రయోజనాలను మీరు పొందుతారు. మితమైన మొత్తంలో, కెఫిన్ కూడా సానుకూలంగా ఉంటుందిఆరోగ్య ప్రభావాలు,‘ ‘ల్యాండ్‌బర్గ్ చెప్పారు వారసత్వంగా దాని ప్రారంభానికి కారణం జీవనశైలి సరిగా లేదు. డయాబెటిస్‌ను దూరంగా ఉంచడానికి కొన్ని నివారణ చిట్కాలు క్రిందివి: 1. బరువును నిర్వహించండి. 2. మీ ఆహారం నుండి శుద్ధి చేసిన తెల్ల చక్కెర మరియు చక్కెర ఆహారాలను తగ్గించండి.




# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

## మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ

ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను



విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.

# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.




# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ


## నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు

బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు



# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లీకొట్టు

ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా? శివకేశవులు చనిపోయాక నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**